నేడే! పరాభవ నామ సంవత్సర ప్రారంభ సమయమున మావద్ద గల ది ఇండియన్ రిసెర్చి ఇనిస్టిట్యూట్ కంపెనీవారి మందులు కొన్నవారికి ఒక కె. సి. చారిటీస్ లాటరీ టిక్కెట్టు ఉచితముగా ఇవ్వబడును.

మా శ్రేయోభిలాషులందరకు నూతన ఉగాది శుభాకాంక్షలు

"శ్రీ" చంద్రశేఖర మెడికల్ స్టోర్సు (రిజిస్టరు)

"శ్రీ" గణేశ్ మెడికల్ స్టోర్సు (రిజిస్టరు)

డాక్టరు రామచంద్రరావురోడ్ :: సూర్యారావుపేట :: విజయవాడ-2

విశాలాంధ్ర ఉగాది ప్రత్యేక అనుబంధం

ఉగాది సందర్భమున

మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక అభినందనములు

దుర్గా డీసెల్ హౌస్ (రిజిస్టర్డు)

ఆధునైజు మైకో - బాష్ సర్వీస్ ఏజెంట్సు

గోపాలరెడ్డి రోడ్ :: విజయవాడ-2

డీసెల్ ఇంజిను సర్వీసింగ్, రేపిరేషన్, అమరికలు తగుచోట గుర్తు పెట్టి ఆధునిక యంత్రములతో రీకండిషన్ చేయబడును.

'వెళ్లిపొండి, వెళ్లిపొండి.'

'బాలగంగాధర తిలక్'

ఎవరు మీరంతా ఎందుకిలా వొంగిన నడుంతో కన్నీటితో
చెదిరిన జుట్టుతో జారిన పైటలతో
ఈ సమాధుల చుట్టూ వెతుక్కుంటూ తిరుగుతారు
తల్లులా భార్యలా అక్కచెల్లెండ్రా మీరు
ఏనాటివారు ఏనీటివారు మీరు
ఏ యుద్ధంలో చనిపోయాడు మీవాడు ఏ దళం ఎన్నవ నెంబరు
కురుక్షేత్రమయితే కృష్ణుణ్ణి అడుగు
పానిపట్టయితే పేష్వాల నడుగు; బొబ్బిలయితే బుస్సీ నడుగు
క్రిమియాయుద్ధం, కొరియాయుద్ధం, ప్రథమ ద్వితీయ ప్రపంచ యుద్ధాల
బిస్మార్క్ నడుగు, హిట్లర్ నడుగు, బ్రహ్మదేవుణ్ణి అడుగు
అయ్యయ్యో అబాచూడకండి ఎండిన కళ్ళతో విగించిన పళ్లతో
ఏడు పింకిపోయిన ఎదారి కొమ్మల్ని చూపించకండి
ఏం చెప్పను మీకు ఎవరు జవాబుదారీ అని చెప్పను
చీకటి పడేవేళ
చిరుత పులులు పశువుల్ని నోట కరచుకుని పోయేవేళ
శిశువుల గొంతుల్ని పీడకలల నీడలు నొక్కిపట్టేవేళ
పాడు బావిలోకి పడుచు విధవలు దూకేవేళ
చచ్చిన చరిత్ర బొమికల కోసం కుక్కలు కొట్లాడుకునే వేళ
దెయ్యపు మర్రిచెట్టు మీద దీనంగా అరుస్తూ పిట్టలు కళ్లు తేలవేసేవేళ
ఏదో భయం భయం
చుట్టూ నురగ విషం
ఉరగ విషం
మృషా విషం
బాధా విషం
దుఃఖ విషం
పొర్లి పొర్లి పొంగి పొంగి వస్తున్నది
అమ్మా వెళ్లండమ్మా
ఎందుకిలా వొంగి వొంగి క్రుంగి క్రుంగి
ఈ సమాధుల చుట్టూ వెతుక్కుంటూ తిరుగుతారు
శవాలు మాట్లాడవు
సమాధులు చూపించవు
మృతిక గుర్తించదు
మీ తికి దయవుండదు
మీ రోదన మీలోనే అణచుకొని
మీ కళ్లను మీరే పొడుచుకొని
ఇలాగ యిలాగ యీ పాముల పుట్టమ్మట యీ మొండి చెట్లమ్మట
యీ రూలిన గట్లమ్మట
వెళ్లిపొండి వెళ్లిపొండి వెళ్లిపొండి.

చేదు నిజం!

శ్రీ శివరామకృష్ణారెడ్డి

పండుగంట, పండుగంట;
పండుగ యెవరికో,
తెలియదు నాకూ ?!
రోడ్డు ప్రక్క చెట్టు నీడ
ఆకలితో అలమటించు
మనలి అవ్వ జీవితాన
పండుగ ఎప్పుడు ?
కడుపు నిండా తిన్నది యెప్పుడు ?
హాయిగా తా వున్నది యెప్పుడు ॥పం॥

గజిపున్న కుంటి కుక్క
నొకదానిని త్రాడుబట్టి
నడిపించుచు, నడుచుచు
తుదకు నడువలేక
దారిలోన సొమ్మసిల్లిన
ఆ అనాథ బాలుని బ్రతుకులోన ॥పం॥

ధనం, మానం; సర్వం ధారపోసి
ఆలోకం చను ఆఖరి క్షణంకూడ
దేశం దేశమంటూ కలవరించిన
మహామనీషి యింటబుట్టి
ఆయవారం చేసుకొంటున్న
అతని కొడుకు జీవితాన
పండుగ యెప్పుడు ? పండుగ యెప్పుడు ?!
మాతృదేశ ప్రాంగణాన
ఆకలితో అలమటించు
అసహాయులు వేలకొలది
చావలేక, బ్రతుకలేక
వాడి, వాడి, మ్రోడువారు తరుణంలో
పండుగ పండుగ అంటూ యెలా సంబర పడుతున్నావు ?
అవివేకిలా యెందుకిలా
చంక లెగుర వేస్తున్నావు ?!
భువి స్వర్గం కావాలని
కలలు కనటం మాత్రమే కాదు,
మార్చేందుకు, ఆకలిని హత మార్చేందుకు
కొంతైనా యత్నం చేయాలి నీవు!

"సర్వే జనాస్సుఖినో భవంతు" — వెల్లటూరిపూర్ణానంద శర్మ